ములుగు రూరల్ : జ్యోతిరావు పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

దార్శనికుడు జ్యోతిరావు పూలే

ములుగురూరల్/ భూపాలపల్లి రూరల్/ మహదేవపూర్/ టేకుమట్ల/ కాటారం/ కృష్ణ కాలనీ/ గణపురం, ఏప్రిల్11 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించగా ఆయన చిత్రపటానికి సీతక్క పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అని తెలిపారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు వినోద్ అధ్యక్షతన పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించగా జిల్లా అధ్యక్షుడు కోల శ్యామ్ పాల్గొని పూలే గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివరాజ్, కోశాధికారి రవి, సలహాదారు భార్గవ్, జిల్లా నాయకులు శంకర్, కృష్ణస్వామి, సమ్మయ్య, కిరణ్ పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బండి సాయిలు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, రమేశ్, శ్రావణ్, శేఖర్, రవి కుమార్, రజిత, శారద, మహేశ్వరి, కుమార్, రాజు పాల్గొన్నారు. గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో చీఫ్ ఇంజినీర్ ముస్త్యాల సిద్ధయ్య ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో ఎంపీపీ బన్సోడ రాణీ బాయి, జడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ సర్పంచులు శ్రీపతిబాపు, కోట రాజబాబు పాల్గొన్నారు. టేకుమట్ల మండలకేంద్రంతో పాటు రాఘవరెడ్డిపేటలో అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్, కుల సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, జిల్లా సహాయక కార్యదర్శి మారపల్లి కొంరయ్య, మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య, బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగి రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు దూడపాక శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, వెల్లంపల్లి ఎంపీటీసీ సంగి రవి పాల్గొన్నారు. కాటారం మండలకేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండీ మౌలానా, నాయకులు మెట్టు పురుషోత్తం, బాపు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణకాలనీ : సీపీఎం కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

తాగునీటి కోసం మహిళల నిరసన

కాటారం మండలం ఇబ్రహీంపల్లి జీపీ ఎదుట ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

కాటారం, ఏప్రిల్ 11 : పది రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ ఎస్సీ కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు వెంటనే స్పందించి ట్యాంకర్లతోనైనా తాగునీరు సరఫరా చేయాలని కోరుతున్నారు. అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తాగునీటి సరఫరా పునరుద్ధరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో కాలనీ మహిళలు మంథని వినోద, మంతెన రజిత, ప్రమీల, సునీత, భాగ్య, స్వప్న, లక్ష్మి, రాజక్క పాల్గొన్నారు.

జోరుగా ఇల్లీగల్ ఫైనాన్స్

జయశంకర్ జిల్లాలో వందకు పైగా వడ్డీ వ్యాపారులు

- ఏటీఎంలు, బ్యాంకు బుక్‌లు, ప్రామిసరీ నోట్‌లతో దందా
- జనం అవసరాలే ఆసరాగా అధిక వడ్డీ వసూలు
- చిరు వ్యాపారి మృతితో మళ్లీ తెరపైకి అక్రమ బిజినెస్
- ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు
- వ్యాపారుల ఇండ్లలో సోదాలు
- కీలక పత్రాలు నగదు స్వాధీనం
- 12 మందిపై కేసు నమోదు

కృష్ణకాలనీలోని వడ్డీ వ్యాపారి ఇంట్లో సోదాలు చేస్తున్న పోలీసులు

జయశంకర్ భూపాలపల్లి. ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇల్లీగల్ ఫైనాన్స్ బిజినెస్ జోరుగా కొనసాగుతుంది. జిల్లా కేంద్రంగా, పారిశ్రామిక ప్రాంతంగా దినదినాభివృద్ధి చెందడంతో పాటు కాటారం డివిజన్ కేంద్రంగా మారి ఊహించని విధంగా అభివృద్ధి చెందుతున్నది. ఈక్రమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరిగాయి. వందల సంఖ్యలో చిరు వ్యాపారాలు చేసుకుని పూట గడుపుతున్నారు. ఇల్లీగల్ ఫైనాన్స్ దందా సైతం అదే తరహాలో పెరిగిపోయింది. జిల్లాలో వంద మంది వరకు అక్రమ ఫైనాన్స్ వ్యాపారులు రోజుకు రూ.లక్షల్లో లావాదేవీలు కొనసాగిస్తున్నారు. పదిహేనేండ్ల క్రితం పోలీసులు తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. ఏటీఎం కార్డులు, బ్యాంకు ఖాతా పుస్తకాలు, చెక్కులు దగ్గర పెట్టుకుని ప్రామిసరీ నోట్లు రాసుకుని అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తున్నారు. తమ అవసరాల దృష్ట్యా అధిక వడ్డీకి సైతం డబ్బులు తీసుకొని చివరికి వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో బయ్యావుల ఏడుకొండలు అనే చిరు వ్యాపారి ఆత్మహత్య చేసుకున్నాడు. వడ్డీ వ్యాపారి పాపిరెడ్డి వేధింపులకు భరించలేక సూసైడ్ నోట్ రాసుకుని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఎస్పీ కిరణ్ కరే వడ్డీ వ్యాపారులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా 12 బృందాలను ఏర్పాటు చేసి బుధవారం రాత్రి వడ్డీ వ్యాపారుల ఇండ్లు, ఆఫీసుల్లో సోదాలు ప్రారంభించారు.

పట్టుబడ్డది 12 మందే..

జిల్లాలో ఇల్లీగల్ వడ్డీ వ్యాపారం జోరుగా కొనసాగుతున్నా పోలీసులకు కేవలం 12 మంది వడ్డీ వ్యాపారులు మాత్రమే పట్టుబడ్డారు. ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అక్రమ వడ్డీ మాఫియా పెట్రేగి పోతున్నది. ప్రతి రోజూ సాయంత్రం కాగానే వడ్డీ వ్యాపారులు పెన్ను చేతపట్టుకుని ప్రతి షాపు ముందు సంతకాలు చేస్తూ వాయిదాలు తీసుకెళ్తుండడం బహిరంగంగా కనిపిస్తున్నది. కొందరు అనుమతులు లేకున్నా ఫైనాన్స్ ఆఫీసులు ఏర్పాటు చేసి పదిరూపాయల వడ్డీకి డబ్బులు ఇస్తున్నారు. భూపాలపల్లిలో ఇంకా కొందరు బడా వడ్డీ వ్యాపారులు పోలీసులకు చిక్కలేదు. కాటారంలో మరో ముగ్గురు బడా వడ్డీ వ్యాపారులు సైతం తప్పించుకున్నట్లు ప్రచారం జరుగుతుంది.

కేసు నమోదు..కీలక పత్రాలు స్వాధీనం

జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న 12 మంది వడ్డీ వ్యాపారుల ఇండ్లు, ఆఫీసుల్లో సోదాలు నిర్వహించిన పోలీసులు వారిపై కేసు నమోదు చేసి రూ.3,71,240 స్వాధీనం చేసుకున్నారు. భూపాలపల్లిలో 85 ఏటీఎంలు, ఒక ప్రామిసరీ నోట్ బుక్, 28 అకౌంట్ బుక్‌లు, 155 ప్రామిసరీ నోట్లు, 84 బ్యాంకు చెక్‌లు, రూ.3,71,240 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కాటారంలో నలుగురిపై కేసు నమోదు చేసి 8 ఏటీఎంలు, 60 చెక్‌బుక్‌లు, 10 వాహన డాక్యుమెంట్లు, 8 పట్టా పాస్‌బుక్‌లు, 13బాండ్ పేపర్లు, 26 ప్రామిసరీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మహదేవపూర్ పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేసి కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై మనీ లాండరింగ్ యాక్టు కింద కేసు నమోదు చేసి కలెక్టర్ ఎదుట హాజరుపర్చనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్‌కరే మాట్లాడుతూ ఇల్లీగల్ వడ్డీ వ్యాపారాలు చేసే వారి వివరాలు తమకు అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ప్రజలకు సూచించారు. వడ్డీ వ్యాపారుల మాఫియాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

బధిరుల పాఠశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, ఏప్రిల్11 : 2024-25 విద్యా సంవత్సరానికి గాను శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జే లక్ష్మీనర్సమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న బధిర(మూగ) విద్యార్థులు ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు హనుమకొండ మయూరి గార్డెన్స్ ప్రగతినగర్ కాలనీ వద్ద ఉన్న పాఠశాలను సంప్రదించడంతో పాటు 63005 85912, 94407 39423, 88011 17608, 98666 73486, 80081 36309 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

రైతాంగ పోరాటాలను ఉధృతం చేయాలి

గోవిందరావుపేట, ఏప్రిల్ 11 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు ఆగిరెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో గురువారం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు రామస్వామి అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వం తేవాలనుకున్న మూడు రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఢిల్లీలో సంవత్సరం పాటు కొనసాగిన రైతు ఉద్యమానికి తమ సంఘం మద్దతుగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లెనిన్, కోటేశ్వర్‌రావు, చిట్టిబాబు, రాజేశ్, రాజు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కవిత

మాట్లాడుతున్న మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి కవిత

తాడ్వాయి, ఏప్రిల్11 కాంగ్రెస్ పార్టీ 420 మోసాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి, ఎంపీ మాలోత్ కవిత అన్నారు. మండలకేంద్రంలో గురువారం జడ్పీచైర్పర్సన్ నాగజ్యోతి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావుతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలిచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేలా కార్యకర్తలు, నాయకులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లయ్యతోపాటు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయానికి భద్రాచలం తలంబ్రాలు

తలంబ్రాలతో ఆలయ కమిటీ చైర్మన్ రమేశ్

ఏటూరునాగారం, ఏప్రిల్ 11 : భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి మండలంలోని రామాలయాలకు తలంబ్రాలను గురువారం అందజేశారు. రామనవమి సందర్భంగా భక్తులు వీటిని ఇంటింటా పంపిణీ చేయడంతో పాటు మండలంలోని అన్ని రామాలయాలకు చేరవేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఏటూరునాగారం వచ్చిన తలంబ్రాలను క్రాస్‌రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయాకి తరలించారు. అక్కడ భద్రపర్చి ఈనెల 16న తలంబ్రాలకు ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు నాగేశ్వర్‌రావుశర్మ, కమిటీ సభ్యులు అలువాల శ్రీనివాస్, బాలోజి బ్రహ్మం పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలతో బీట్ ఆఫీసర్ సస్పెన్షన్

ములుగు, ఏప్రిల్11 (నమస్తే తెలంగాణ) : అవినీతి ఆరోపణలతో బీట్ ఆఫీసర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఎఫ్ఆర్వో డోలి శంకర్ గురువారం వివరాలు వెల్లడించారు. వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామ బీట్ ఆఫీసర్ సీహెచ్ నర్సింహారావు అవినీతికి పాల్పడినట్లు అదే గ్రామానికి చెందిన బండి శ్రీను డీఎఫ్‌వోకు ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు డీఎఫ్‌వో సంబంధిత బీట్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేశారని తెలిపారు. కాగా, నర్సింహారావుపై వచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. దర్యాప్తులో అవినీతికి పాల్పడినట్లు తేలితే ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

చిట్యాల, ఏప్రిల్ 12 : మండలంలోని జడల్‌పేట గ్రామ శివారు గాంధీనగర్‌కు చెందిన బొట్ల రమేశ్ ఇటీవల మృతి చెందాడు. కాగా, స్థానిక పాఠశాలలో అతనితో పాటు చదువుకున్న మిత్రులు రూ.38,200 రమేశ్ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో శంకర్, రఘుపతి, ఓంకార్, కర్ణాకర్, నరేశ్, చంద్రమౌళి, సురేశ్, కిరణ్, శ్రీకాంత్, కార్తీక్, సాగర్, రాజేశ్, నవీన్, అశోక్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

అభిలాష్ (ఫైల్)

గోవిందరావుపేట, ఏప్రిల్ 11 : వన్య ప్రాణులను వేటాడేందుకు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి తీవ్ర గాయాలతో 15 రోజులుగా చికిత్స పొందుతున్న విద్యార్థి మృతి చెందాడు. గ్రామానికి చెందిన ఇట్టం అభిలాశ్(18) గత నెల 27న వాజేడు మండలం చింతూరు గ్రామంలో కూలీ పనులు చేస్తున్న అమ్మానాన్నలను చూసేందుకు వెళ్లాడు. కాగా, అదే రోజు రాత్రి ఇసుక దింపేందుకు కూలీగా వెళ్తున్న క్రమంలో విద్యుత్ తీగలు తాకి తీవ్ర గాయాలపాలయ్యాడు. కాగా, వరంగల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తండ్రి నరేశ్ పస్రా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని వరంగల్ నుంచి ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించి పోస్టు మార్టం నిర్వహించారు.

గుడుంబా స్వాధీనం

ఏటూరునాగారం, ఏప్రిల్ 11 : మండలంలోని రాంనగర్ సమీపంలో గురువారం ఎక్సైజ్ అధికారులు వాహనాలు తనిఖీ చేస్తూ ఐదు లీటర్ల గుడుంబా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ రామకృష్ణ కథనం ప్రకారం.. రాంనగర్ సమీపంలో సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అజ్మీరా బద్రు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా తనిఖీ చేసినట్లు చెప్పారు. బాటిళ్లలో ఐదు లీటర్ల గుడుంబా తరలిస్తున్నట్లు గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. తనిఖీలో ఎక్సైజ్ సిబ్బంది నవీన్, తిరుపతి, శ్రీనివాస్, వీరన్న, నాగరాజు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌లో రాళ్ల తొలగింపు

గణపురం, ఏప్రిల్ 11 : మం డలంలోని చెల్పూర్‌లో అక్రమంగా చేసిన వెంచర్లలో ఏర్పా టు చేసిన రాళ్లను గురువారం రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో తొలగించారు. 91,92. సర్వే నంబర్‌లో కొందరు అనుమతులు లేకుండా వెంచర్లు చేయగా తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎమ్మార్వై దేవేందర్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్రరెడ్డి పరిశీలించారు. అనుమతులు లేకుండా వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములను అమ్మినా, కొన్నా అందులో వెంచర్లు చేసినా సహించేది లేదన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గణపురం, ఏప్రిల్ 11: మండలకేంద్రానికి చెందిన గీత కార్మికుడు నాయకపు స్వామిగౌడ్ గురువారం మృతి చెందగా మృతుడి కుటుంబానికి గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య ఆధ్వర్యంలో రూ.10 వేలు అందజేశారు. ఆయన వెంట గౌడ సంఘం సభ్యులున్నారు.

వాహనదారులు అనుమతి పత్రాలు కలిగి ఉండాలి

గణపురం, ఏప్రిల్ 11: వాహనదారులు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్‌లో ట్రాక్టర్ వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహనాల అనుమతి పత్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత వేగంతోనే ట్రాక్టర్లను నడపాలన్నారు. వాహనానికి ముందు, వెనుక నంబర్ ప్లేట్లు ఉండాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాలపై వారికి అవగాహన కల్పించారు.

అటవీ సంపదకు హాని తలపెడితే చర్యలు

- ఎఫ్ఆర్వో డోలి శంకర్

వెంకటాపూర్, ఏప్రిల్11 : అటవీ సంపదకు హాని తలపెడితే చర్యలు తప్పవని ఎఫ్ఆర్వో డోలి శంకర్ అన్నారు. గురువారం ఆయన విధుల నిమిత్తం పాలంపేటకు వస్తుండగా కేన్ వనంలో మంటలను గమనించి ఆర్పే ప్రయత్నం చేశారు. ఎంతకూ మంటలు ఆరకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు అంటించిన నిప్పుతో విలువైన కేన్ సంపద పూర్తిగా కాలిపోయేదని తెలిపారు. అదృష్టవశాత్తు మంటలను ఆర్పివేయడంతో సంపదను కాపాడుకోగలిగామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేన్ వనం చుట్టూ త్వరలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

భక్తిశ్రద్ధలతో రంజాన్

- ఈద్గాల్లో ప్రార్థనలు చేసిన ముస్లింలు
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో ఘనంగా వేడుకలు

టేకుమట్ల : కార్యకర్త ఇంట్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

చిన్నారులతో ముచ్చటిస్తున్న ఎంపీ కవిత, పక్కన ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, జడ్పీ వైస్ పర్సన్ బడే నాగజ్యోతి

నమస్తే నెట్‌వర్క్ : రంజాన్ పర్వదినం సందర్భంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో గురువారం ఈద్గాలు కిటకిటలాడాయి. ముస్లింలు ఉదయమే ఈద్గాలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు అలయ్‌బలయ్ తీసుకున్నారు. అనంతరం పూర్వీకుల సమాదుల వద్ద పూలు చల్లి వారి పేరున దానం చేశారు. పలువురు రాజకీయ పార్టీల నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు మత పెద్దలు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలు, ప్రపంచ మానవళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఏటూరునాగారం మండలం తాళ్లగడ్డ ఈద్గాలో జరిగిన వేడుకల్లో ఎంపీ కవిత, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ కవిత మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, సోదర భావంతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, నాయకులు గోవిందనాయక్, ప్రదీప్‌రావు, ముస్లీం పెద్దలు వలిబాబా, ఆరీఫ్, అజ్మత్‌ఖాన్, ఖాజాపాషా, ఆరీఫ్, ఎజాజ్, సర్కార్, రఫీక్ పాల్గొన్నారు. టేకుమట్ల మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యకర్త ఎండీ ఖాజాపాషా ఇంట్లో జరిగిన రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పాల్గొన్నారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బొడ్డు సదానందం, ఆది రఘు, బండెల నరేశ్, నిమ్మల స్వామి, ఒదెల రాజు, అందె కుమార్, దొడ్ల కోటి, నేరేళ్ల చరణ్, మోషీన్, వరదాచారి, ఎల్లస్వామి, కుమార్ ఉన్నారు. చిట్యాలలో కోఆప్షన్ సభ్యుడు ఎండీ రాజ మహ్మద్, మజీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ అజ్మత్ మియా, హైదర్ పాషా, వైస్ ప్రెసిడెంట్ షఫీ, జాయింట్ సెక్రటరీ అక్బర్, ట్రెజరర్ షేక్ హుస్సేన్, సభ్యులు పాల్గొన్నారు. భూపాలపల్లి పట్టంలోని సీఆర్‌నగర్ (బాంబులగడ్డ) ఈద్గా నిండిపోయింది. ఈద్గాలో మున్సిపాలిటీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గణపురం మండలకేంద్రంలోని ఫాతిమా, జామా రెండు మసీదులకు చెందిన ముస్లిం లు ప్రతి రంజాన్ పండుగకు వేడుకలు వేర్వేరుగా జరుపుకోగా ఈ సారి గురువారం సంయుక్తంగా జరుపుకున్నారు. ప్రార్థనలకు ఎస్సై మచ్చ సాంబమూర్తి హాజరై ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెల్పూరులో స్థానిక మసీద్ కమిటీ అధ్యక్షుడు ఇమామ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, ఎంపీటీసీ కాలియా సాగర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, చెల్పూర్ మసీద్ అధ్యక్షుడు ఇమామ్ పాల్గొన్నారు.వెంకటాపూర్ మండలకేంద్రంతో పాటు పాలంపేట, లక్ష్మీదేవిపేట మసీదు, ఈద్గాల దగ్గర ముస్లిం మతగురువుల ఆధ్వర్యంలో నమాజు చేసి రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు జహీర్ పాషా, ముస్లింలు పాల్గొన్నారు.

ములుగులో మత పెద్ద ఆశీర్వాదం తీసుకుంటున్న మంత్రి సీతక్క



చిట్యాల : మండలకేంద్రంలోని ఈద్గాలో ప్రార్థనలు

వెంకటాపూర్ : పాలంపేట ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

టేకుమట్ల : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై ప్రసాద్

భూపాలపల్లి సీఆర్‌నగర్ ఈద్గాలో ప్రత్యేక పార్థనలు చేస్తున్న ముస్లింలు



మంగపేట : నమాజ్ పఠిస్తున్న ముస్లింలు



మహదేవపూర్ : ప్రార్థనలు చేస్తున్న ము